సలీం

# మిక్కీమౌస్

లిబర్టీ చౌరాస్తాలో ఉన్న రెడీమేడ్ బట్టల దుకాణం ''మామ్ అండ్ మి'' కిడ్స్‌వేర్ రంగురంగుల విద్యుద్దీపాల కాంతిలో ధగధగాయమానంగా వెలిగిపోతోంది. దసరా దీపావళి పండుగల సీజన్... పిల్లలకోసం బట్టలు కొనడానికి వస్తున్న తల్లిదండ్రుల మొహాల్లో ఓ వింత వెలుగు... తమ బాబుకోసమో, పాపకోసమో పండక్కి కొత్త డ్రెస్ కొనబోతున్నందుకు వెల్లివిరుస్తున్న సంతోషం... పిల్లలకైతే అంబరాన్ని అందుకున్నంత సంబరం... కస్టమర్లు పెరిగేకొద్దీ సేల్స్‌చేస్తున్న వాళ్ల గుండెల్లో గునగునా పాకుతున్న ఆనందం... ఎంత ఎక్కువగా అమ్మకాలు జరిగితే అంత కమీషన్ ముట్టుందన్న ఆశ వారి కళ్ళలో తళతళా మెరుస్తూ...

క్యాష్ కౌంటర్‌లో కూచుని ఉన్న సేట్ తృప్తిగా తల పంకించాడు. దసరా పండుగ రావడానికింకా పదిహేను రోజులుంది. అమ్మకాలు ఇప్పటికే బాగా పుంజుకున్నాయి. రాబోయే లాభాలు తల్చుకుని అతని మొహం వెయ్యి క్యాండిల్స్ బల్బులా వెలిగిపోతోంది.


షాపు ముఖద్వారం దగ్గర నిలబడి కస్టమర్లని లోపలికి రమ్మంటూ తన తెల్లటి పొడవాటి చేతుల్తో ఆహ్వానిస్తున్న శీనుగాడి మనసులో మాత్రం సుళ్ళు తిరుగుతూ బాధ... వాడికి మొన్ననే పదెళ్ళుపడకొండొయేడు వచ్చింది. వాడికి నిలబడీ నిలబడీ కాళ్ళు పీకుతున్నాయి. ఐదింటినుంచీ ఇలా నిలబడే ఉన్నాడు. దానినితోడు వంటినిండా తొడుక్కున్న దళసరి కోటువల్ల ఉక్కగా ఉంది. వళ్ళంతా చిరాగ్గా, దురదగా ఉంది. గోక్కోవాలనిపిస్తుంది. కానీ సేట్ తరచూ వాడివైపు చూస్తున్నాడని వాడికి అర్థమైంది. ఈరోజే పనిలోకి చేరిన మొదటిరోజు. తను గోక్కుంటూ వచ్చే జనాల్ని చేతులు తమాషాగా వూపుతూ పిలవటం మరిచిపోతే పనిలోంచి తీసేస్తాడన్న భయం...

వాడు తొడుక్కున్న మాస్క్‌ని మిక్కీమౌస్ అంటారని వాడికి తెలీదు. తెలిసే అవకాశం లేదు. బడెట్లా ఉంటుందో తెలీకుండా పెరిగాడు. వాడి నాన్న అడ్డామీద కూలి. పని దొరికినరోజు ఆ వచ్చిన డబ్బుతో తాగొచ్చి అమ్మను చితకబాదుతాడు. మరీ కోపమొస్తే శీనుగాడి వీపుకూడా విమానంమోత మోగుతుంది. అమ్మ నాలుగిళ్ళల్లో పాచి పనిచేసి సంపాయించిన డబ్బే ఆధారం.

వారంరోజుల క్రితం ఈ పని గురించి అమ్మకు యాద్గిరి బాబాయ్ చెప్పాడు. బాబాయ్ ఇదే షాపులో పనిచేస్తాడు. బట్టలమ్మే ఉద్యోగం. బాబాయ్ అంటే సొంత బాబాయి కాదు. తాముండే గల్లీలోనే అద్దెకుంటారు. అమ్మకు పరిచయం. అమ్మ ఎప్పట్నుంచో బాబాయిని ''మా శీను పనీ పాటా లేకుండా గల్లీ కుర్రాళ్ళతో తిరిగి జులాయి వెధవలా తయారైండు. ఆణ్ణేదైనా పనిలో పెట్టు. నీకు పున్నెముంటది'' అని అడుగుతో ఉంది.

ఆరోజు తనూ ఇంట్లోనే ఉన్నాడు. ఆదివారం కావటంవల్ల బాబాయి బట్టల దుకాణానికి శెలవు.

**"ఆలోచించడానికేముంది? రోజుకి యాభై రూపాయలంటే మాటలా... అట్టాగే తోలుకెల్లు"అంది అమ్మ.**



''మా షాపులోనే పనొదినా. పెద్దగా కష్టమేమీ ఉండదు. షేఠ్‌కి ముందుగానే చెప్పిపెట్టా నాకు తెల్సిన కుర్రాడున్నాడని''అన్నం తింటున్న శీను చెవులు రిక్కించాడు.

''ఎంతిస్తరు'' అని అడిగింది అమ్మ. అదేం పనో తెలిస్తే నచ్చితే చేయొచ్చని, నచ్చని పనైతే చేయనని మొండికేయాలని నిర్ణయించుకున్న శీను నిరాశపడ్డాడు. అమ్మ ఆ వివరాలడక్కుండా డబ్బులెంతొస్తాయని అడుగుతోంది.

''రోజుకు ఐదుగంటల పని. ఏరోజుకారోజు యాభై రూపాయలిస్తారు. పండగసీజన్ అయ్యేవరకే. చూద్దాం... ఆ తర్వాత కూడా సేఠ్‌ని అడిగితే ఏదో ఒక పని ఇవ్వొచ్చు. ఆలోచించి చెప్పు''అన్నాడు.

''ఆలోచించడానికేముంది? రోజుకి యాభై రూపాయలంటే మాటలా... అట్టాగే తోలుకెల్లు''అంది అమ్మ. శీను ఆమె మొహంలోకి చూశాడు. సంతోషంతో వెలిగిపోతోంది. ఇంతకూ ఏం పనిచేయాలో అడగదేం?

''ఏరా శీనూ... నేను పనిచేసే షాపు తెల్సుగా... రేపు సాయంత్రం నాల్గింటికే వచ్చెయి. మొదటిరోజుకదా. కొద్దిగా ట్రైనింగ్ ఇస్తారు. ఎల్లుండినుంచి ఐదింటికి వస్తే చాలు'' అన్నాడు.

ఆ అవకాశాన్ని జారవిడవకుండా ''అక్కడ ఏం పనిసేయాలి బాబాయ్? కష్టమైన పనా''అని అడిగాడు. వాడి కళ్ళలో బెదురుంది. కష్టమైన పనై, తను చేయలేకపోతే... నాన్న తాగొచ్చి కొట్టినట్లు... షేఠ్ తాగకుండానే కొడ్తాడా?

''కష్టమేం లేదురా. కుందేల్లానో, ఎలుగ్గొడ్డులానో తయారుచేసిన డ్రస్ వేసుకుని షాపుముందు నిలబడాలి. రోడ్డుమీద వెళ్ళేవాళ్ళని రమ్మంటూ లోపలికి పిలుస్తూ ఉండాలి. వచ్చే వాళ్ళలో చిన్న పిల్లలుంటారుకదా. వాళ్ళకు షేక్‌హ్యాండ్ ఇవ్వాలి. వాళ్ళు బట్టలు కొనుక్కుని వెళ్తున్నప్పుడు టాటా చెప్పాలి''.

శీను మనసు కుందేల్లానో, ఎలుగ్గొడ్డులానో డ్రస్ వేసుకోవటం దగ్గరే ఆగిపోయింది. మిగతా మాటలేవీ వాడి బుర్రలోకి ఎక్కలేదు. అంటే వేషం వేసుకోవాలన్నమాట. బలే బలే... తెల్లటి బొచ్చుతో కుందేలు ఎంత ముద్దుగా ఉంటుందో... అదేదో సినిమాలో చూపించినట్లు తెల్లటి డ్రస్ వంటినిండా కప్పి, వెనకో చిన్న కుచ్చుతోట పెట్టి, మొహానికి కుందేలు చెవులున్న టోపీ పెడ్తారా? మరి ఎలుగ్గొడ్డుగా అతే ఏంచేస్తారు? అలాంటిది కూడా ఏదో సినిమాలో చూశాడు. అప్పుడు వూపిరెలా ఆడుద్ది?

మరలా యాద్గిరి బాబాయిని అడిగాడు.

''మనిషి కన్పించకుండా ఫుల్‌గా డ్రస్ ఉంటది. మీ అమ్మ చూసినా నిన్ను గుర్తుపట్టలేదు. కళ్ళ దగ్గర, ముక్కు దగ్గర రంధ్రాలుంటాయి. సరదగా ఆడుతూ, వచ్చే పిల్లల్ని ఆడిస్తూ చేసేపని వదినా. ఐనా నేను కూడా అక్కడే ఉంటాగా. ఇబ్బందేం ఉండదు''అన్నాడు.

ఆ రాత్రి శీనుకి మంచి కలొచ్చింది. కల్లో తన స్నేహితుడు చిన్నా కన్పించాడు. రెండ్రోజుల క్రితం వాడు తన దోస్తీ కటీఫ్ చెప్పి, మిగతా వాళ్ళతో కల్సి తనని ఏడ్పించాడు. 'శీనుగాడు పీనుగ్గాడు'అంటూ తను బక్కగా ఉండటాన్ని ఎగతాళి చేశాడు. తనకెంత ఏడుపొచ్చిందో... మిగతా వాళ్ళు అలా వెక్కిరించినా ఏమనిపించలేదు కానీ మొన్నటివరకూ తనతోపాటు కల్సి ఆడుకున్న చిన్నా అలా జట్టు మారిపోయేప్పటికి నిజంగానే కన్నీళ్ళొచ్చాయి.

కల్లో చిన్నగాడు వాళ్ళింట్లో కూచుని కంచంలో చింతకాయ పచ్చడి కలుపుకుని తినబోతున్నాడు. అప్పుడు శీను ఎలుగ్గొడ్డు డ్రస్ వేసుకుని చిన్నా ముందుకెళ్ళి నిలబడ్డాడు. అప్పుడు చూడాలి వాడి మొహం! భయంతో పీనుగులా బిర్రబిగుసుకుపోయాడు. కంచం వదిలేసి ఒకటే పరుగు. తను వెంటపడివాణ్ణి గట్టిగా వాటేసుకున్నాడు. వాడు పెద్దగా కేకలుపెడ్తూ ఏడుస్తున్నాడు. తనకేమో నవ్వాగటం లేదు. పిచ్చనాకొడుకు. హైద్రాబాద్‌లోకి ఎలుగ్గొడ్డు ఎట్లా వస్తుందని ఆలోచనే లేదాయె. వాడి ఏడుపు చూడలేక తను వదిలేశాడు. అంతే. వాడు పిట్ట గాల్లోకి ఎగిరిపోయినట్లు పరార్. తను ముసుగుతీసేసి అహ్హహ్హా అంటూ పెద్దగా నవ్వుతూ ఉండగానే మెలకువొచ్చింది.

మూడున్నరకే ముస్తాబై ఉన్నవాటిల్లోంచి చినుగులు తక్కువగా ఉన్న చొక్కా నిక్కరు తొడుక్కుని షాపుకెళ్ళాడు. యాద్గిరి బాబాయి తనని పిల్చుకెళ్ళి సేటుముందు నిల్చోబెట్టి ''ఈడి గురించే సారూ నీకు చెప్పింది. మా ఇంటికాడే ఉంటారు. మంచి కుర్రాడు'' అంటూ చెప్తున్నప్పుడు ఆ సేఠ్ అనబడే శాల్తీవైపు ఆసక్తిగానూ, గుబులుగానూ చూశాడు. సేఠ్ తెల్లగా, పాలమీగడ రంగులో మిలమిలా మెరిసిపోతున్నాడు. బట్టనెత్తి నున్నగా, అద్దంలా ఉంది. సూటేసుకుని, వేళ్ళనిండా ఉంగరాలేసుకుని, మెళ్ళో రకరకాల గొలుసులేసుకుని, బానంత పొట్టేసుకుని... మొహమే అదోలా... కూసింత నవ్వులేకుండా... తప్పుచేస్తే కొట్టేలానే ఉన్నాడు. అయినా ఇందులో తప్పు చేయడానికేముంది? ఆ ముసుగేసుకుని వచ్చేపోయే వాళ్ళకు చేతులూపాలి... అంతేకదా అనుకున్నాడు.

తీరా తనువేసుకోవాల్సిన డ్రస్ చూడగానే వాడి ఉత్సాహం చప్పగా చల్లారిపోయింది. అది కుందేలు

**"ఇది అలాటిలాటి ఎలుక కాదు రొరేయ్. దీన్ని మిక్కీమౌస్ అంటారు. చదూకునే పిల్లలకి ఇదంటే చాలా ఇష్టం"**

నేను కాదు'' అని విలపించింది. గోముఖుడు ఆ పానకమును పారబోసి చెలికత్తెకు చీవాట్లుపెట్టి ప్రాణాలతో వదిలిపెట్టాడు. ఆ తరువాత జరిగినదంతా నరవాహనదత్తునితో చెప్పాడు.

అతడు కూడా అది విని ఆశ్చర్యపోయాడు. అప్పుడు గోముఖుడు నరవాహన దత్తునితో ఇలా చెప్పాడు.

''యువరాజా! స్త్రీలు ప్రేమలో అమృతమూర్తులు. ద్వేషములో విషతుల్యులు ముందు సాహసమును సృష్టించి తరువాత వీరిని బ్రహ్మదేవుడు సృష్టించాడు. సరోవరములో దాగిన మొసలిని కనుగొనడము ఎంత కష్టమో గూఢమైన స్త్రీ మనస్సును అర్థము చేసికొనడము కూడా అంతే కష్టము. పతివ్రత అయిన ఇల్లాలు భర్త ముఖ సూర్యుని చూచి పద్మినివలె ప్రకాశిస్తుంది. పరానురక్తి అయిన కుస్త్రీ మాత్రము భర్తకు పాము వంటిది''. ఈ విధముగా వయస్సులో చిన్నవాడైనప్పటికీ లోక రీతిని గుర్తెరిగి నరవాహన దత్తునికి ప్రాపంచిక రహస్యములను బోధించాడు.

ఇలా ఉండగా ఒకనాడు నరవాహన దత్తుడు నాగవనములోనికి వెళ్ళి నాగ దేవతలను స్వయముగా పూజించాడు. ఆ తరువాత తన ఇష్టసఖులతో కూడి రాజనీతిపై చర్చలు చేశాడు. మధ్యమధ్య ప్రశ్నలువేస్తూ వారినుండి సమాధానములు రాబట్టుతూ వారి పరిజ్ఞానమును కూడా నరవాహన దత్తుడు పరీక్షించాడు. మరుభూతి, గోముఖుడు, తపంతకుడు, హీరశిఖుడు తమకు తెలిసిన రాజనీతిని ఇలా ప్రదర్శించారు.

''యువరాజా! విను!! రాజు ముందుగా అశ్వములవలె పరుగెత్తే తన ఇంద్రియములను స్వాధీనము చేసుకోవాలి. ఆ తరువాత అశ్వముపైన ఎక్కి శత్రువులను జయింపవచ్చును. తన అరిషడ్వర్గములను జయించలేని వాడు ఇతరులను ఎట్లా జయించగలుగుతాడు? తరువాత రాజునకు విశేష జ్ఞానముకల మంత్రులు కూడా ముఖ్యమే. అధర్వవేదము బాగా తెలిసిన వాడు దక్షత కలవాడు తపస్వి అయిన పురోహితుణ్ణి కూడా రాజు నియమించుకోవాలి. భయము, లోభము, ధర్మమువంటి అనేక గుణములలో యుక్తాయుక్త విచక్షణతో మంత్రులు పనిచేస్తున్నారో లేదోనని ప్రభువు పరీక్షిస్తూ ఉండాలి. అందరికీ ఒకే పని అప్పజెప్పరాదు. వారి వారి శక్తిననుసరించి తారతమ్యములు ఎరిగి వారికి పనులను ఇవ్వాలి. అంతేకాక వారు చెప్పే మాటలు ఎంతవరకు సత్యమో ఎంతవరకు కల్పితమో గూఢచారుల వలన తెలుసుకుంటూ ఉండాలి. నిజమైతే సంతోషించాలి. అబద్ధమైతే వెంటనే దండించాలి. ఎప్పటికప్పుడు చారుల వలన సమాచారము తెలుసుకుంటూ ఉండాలి. చారులే ప్రభువునకు కన్నులు తాను నిద్రిస్తున్నా చారులు అప్రమత్తంగా తిరుగుతూ సమాచారము సేకరిస్తూ ఉండాలి. రాజు ఏది కార్యమో ఏది అకార్యమో తెలిసికొని తనకు శత్రువులైన వారిని నిర్మూలించాలి. కోశ దండాదులను ఉపార్జించి బద్ధమూరుడు కావాలి. ప్రభువునకు ఉత్సాహము, ప్రభుత్వము, మంత్రశక్తి ముఖ్యము. మంత్రమనగా యౌగంధరాయణాదుల వంటివారి వ్యూహ రచన. తన బలమెంతో పరబలమెంతో విచారించుకొని అప్పుడు శత్రువుల పైకి దాడికి బయలుదేరాలి. ఆప్తులు ప్రాజ్ఞులు, అనుభవజ్ఞులు అయిన వారితో సంప్రదిస్తూ ఉండాలి. స్వబుద్ధితో అన్నింటిని విమర్శించుకొంటూ ఉండాలి. సామ, దాన, భేద దండోపాయములను సందర్భోచితముగా ప్రయోగించి విజయము సాధించాలి. యోగక్షేమములు విచారించి సంధి విగ్రహాదులను పాటించి ఎప్పుడూ అలసట లేక సోమరితనములేక జాగరూకుడై ఉండాలి. అట్టి వానికి మాత్రమే విజయము లభిస్తుంది. అలా కానివాడు గోతులు తీసే మాయదారి. వారి మాటలు వింటే పరాజయం పొందుతాడు. ఎప్పుడూ ధూర్తులను దగ్గరకు రానీయకూడదు. చేనుకు రైతులు కంచె కట్టినట్లు తన సమీపమునకు దుర్మార్గులు రాకుండా నివారించుకోవాలి. లేకుంటే తారతమ్యములేరుగని రాజును చూచి కోపగించుకొని లక్ష్మీదేవి అతనిని విడిచి వెళ్ళిపోతుంది. కాబట్టి రాజు ఎవరిని దండించాలో ఎవరిని దండించకూడదో తెలిసికొని ఆత్మనిగ్రహము కలిగి ప్రజానురంజకుడై పరిపాలన సాగించాలి. అట్టివారినే సిరి వరిస్తుంది. ''ఈ విధముగా మంత్రులు రాజనీతిని బోధించగా అది విని నరవాహన దత్తుడు ఇలా అన్నాడు. ప్రియసఖులారా మీరు చెప్పిన మాటలన్నీ యదార్థములే అన్నింటికన్నా ముఖ్యమైనది పురుష ప్రయత్నము తరువాత దైవ సహాయమును కోరుకోవాలి. ఈ రెండూ కలవాడు విజయమును సాధింపగలడు'' అని మిత్రులతో గోష్టిని ముగించి, నరవాహన దత్తుడు మదనమంచుకను చూడుటకొరకు ఉద్యానవన మందిరము లోనికి వెళ్లాడు. అక్కడ కళింగసేన తన కాబోయే అల్లునికి స్వాగతము చెప్పి అర్హమైన ఆసనములో అలంకరింపజేసింది. నరవాహన దత్తునితోపాటు తన చెలికాడైన గోముఖుడు కూడా వెళ్లాడు. అప్పుడు కళింగసేన గోముఖునికి కూడా మర్యాదచేసి అతనితో ఇలా చెప్పింది.

"నా పేరు మానసవేగుడు. నేను విద్యాధర రాజును. నీవు గత జన్మలో సురభిదత్త అనే పేరుగల అప్సరసవు.శాపము వలన భూలోకములో పుట్టావు. ఈ విషయము నీకు తెలియదు కాని విద్యాధరుడనైన నాకు తెలుసు. మనము ఇరువురమూ దేవతలమే కాబట్టి నీ కుమార్తెను నాకిచ్చి వివాహము చెయ్యి. ఈమె విద్యాధరరాజుకు దేవేరి కాగలదు."

''గోముఖ మంత్రిగారూ! నిన్న ఒక విచిత్రము జరిగింది. నరవాహన దత్తుడు ఇక్కడికి రాని కారణముగా మదనమంచుక సౌధ ఉపరి భాగమునకు వెళ్లి ఆయన వచ్చే మార్గమువెంట చూస్తున్నది. అమ్మాయి ఎంతసేపటికి క్రిందికి రాకపోయేసరికి నేనుకూడా మేడ పైకి వెళ్లాను. అప్పుడు ఉన్నట్టుండి ఖడ్గము చేతబూని కిరీటమును ధరించి ఒక వీరపురుషుడు మేడపైకి దిగాడు. అతనిని చూసి మేము ఆశ్చర్యపోతూ ఉండగా ఆయన మాతో ఇట్లా చెప్పాడు. ''నా పేరు మానసవేగుడు. నేను విద్యాధర రాజును. నీవు గత జన్మలో సురభిదత్త అనే పేరుగల అప్సరసవు.శాపము వలన భూలోకములో పుట్టావు. ఈ విషయము నీకు తెలియదు కాని విద్యాధరుడనైన నాకు తెలుసు. మనము ఇరువురమూ దేవతలమే కాబట్టి నీ కుమార్తెను నాకిచ్చి వివాహము చెయ్యి. ఈమె విద్యాధరరాజుకు దేవేరి కాగలదు.''

ఆ మాటలు విని నేను ''ఓయీ మానసవేగా? నీవు ఇలాంటి కోరిక కోరడం తగదు. ఎందుకంటే మీ అందరికీ చక్రవర్తి కాబోయే నరవాహన దత్తుడు ఇప్పుడు ఈ కౌశాంబిలోనే ఉన్నాడు. ఆయనకు నా కుమార్తె మదనమంచుకను ఇవ్వాలని నిశ్చయించటం అయింది. నరవాహన దత్తుడు పరమ శివుని వరమువల్ల పుట్టిన మన్మథుడు. సాక్షాత్తు ప్రమథగణముచేత రక్షింపబడుతున్నాడు. కాబట్టి నీవు వచ్చిన దారినే వెళ్ళడం మంచిది.'' ఈ మాటలు విని మానస వేగుడు ఇక మాట్లాడకుండా గగనములోనికి ఎగిసి అంతర్హితుడైనాడు. మా సంభాషణను మదనమంచుక విన్నది.

**(ఇంకా వుంది)**

---

# మిక్కీమౌస్

**(9వ పేజీ తరువాయి)**

వాడికారాత్రి జ్వరమొచ్చింది. వళ్ళంతా దద్దుర్లు... దురద... గోకితే మంట... కాళ్ళు విపరీతంగా గుంజుతున్నాయి. పీడ కలలు... వాడి చుట్టూ వందలవేల ఎలుకలు... వాణ్ణి కొరికి... హింసిస్తూ... వాడి నాన్న మొహంతో ఓ ఎలుక వికృతంగా నవ్వుతోంది. మిక్కీమౌస్ మొహంలో ఇప్పుడు నవ్వులేదు. అది క్రూరంగా వాడిమీదబడి కొరుకుతోంది.

వాడు పెద్దగా కేక పెట్టిలేచాడు.

నాన్న తాగొచ్చినట్టున్నాడు. బూతులు తిడ్తూ అమ్మను కాలితోతన్ని లేపుతున్నాడు.

మరలా కలత నిద్ర... చిన్నగాడు నవ్వుతున్నాడు. వాడి మొహం గండుపిల్లి మొహంలా ఉంది. తన వెంట పడ్డాడు. తను ప్రాణభయంతో పరుగెత్తుతున్నాడు. ఎలుకలా మారిపోయిన తన శరీరం...

వాడికి ఉదయం తొందరగానే మెలకువొచ్చింది. అమ్మ తిట్టినా సరే షాపుకెళ్ళకూడదనుకున్నాడు. వళ్ళంతా సలపరంగా ఉంది. ఎర్రటి పొక్కులు వీపునిండా... పొట్టపైనా...

అమ్మ రొట్టె చేసింది... జొన్న రొట్టె...వాడికి చేదుగా అన్పించి తినలేకపోయాడు.

''తినకపోతే ఓపికెలా వస్తది? మరలా పన్లోకెల్లాలి కదా బిడ్డా''అంది అమ్మ.

''నేను ఎల్లనమ్మా. కాల్లు పీకుడు.. వల్లంతా దురద''అన్నాడు అమ్మవైపు జాలిగొలిపేలా చూస్తూ.

''ఎల్లకపోతే ఎలా కుదురుద్ది బిడ్డా... సేటు ఇంకెవుర్నో పన్లో పెట్టుకోడా? ఎలాగోలా ఓపిక నేసుకోవాలి. రెండుదినాలు పోతే గదే అలవాటైతది''అంది. ఆమెకు కొడుకుని చూస్తే కన్నీళ్ళాగటం లేదు. తన అసహాయత మీద తనకే అసహ్యం వేస్తోంది.

సాయంత్రం నాలుగైంది. వాడు అమ్మవైపు అభ్యర్థనగా చూసి, ''ఇంకా జొరంగానే ఉందమ్మా'' అన్నాడు.

''తప్పదు గదా బిడ్డా. రెండో దినమే నాగా పెడితే బాబాయికి మాటొస్తది. జర ఓపిక చేసుకో''అంది.

''పన్లోకెల్లటానికి గిన్ని నరకాలు సేస్తున్నవేంరా? సంపుతా నాకొడకా...బేగీ పన్లోకెల్లు'' తండ్రి కొట్టటానికి పైపైకొచ్చాడు. అతని కళ్ళు ఎర్రగా ఉన్నాయి.

శీనుకు భయం వేసింది. తనని కొడ్తాడని భయం... అమ్మని కొడ్తాడని భయం... సేటు కూడా కొడ్తాడా... ఒంటినిండా దురద కదా... గోక్కుంటే కొడ్తాడా...

జొరం కదా... నిలబడలేక కూచుంటే కొడ్తాడా... ఒంటికెళ్ళాల్సి వస్తే కొడ్తాడా...

షాపువైపునకు దిగులుగా నడుస్తున్న వాడి బుర్రలో సవాలక్ష ప్రశ్నలు... సవాలక్ష భయాలు...

★